



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం, ఫిబ్రవరి 13, 2024 పేజీలు 8



## అస్తవ్యస్తంగా.. 12 వార్డులోని కాలనీ

- డ్రైనేజీ లేక ఇండ్ల మధ్యనే మురికినీటి నిల్వ
- విపరీతమైన దుర్గంధంతో ముక్కున వేలేసుకునే దుస్థితి
- పిచ్చి మొక్కలతో అంధ వికారం
- విపరీతంగా దోమల వ్యాప్తి
- అపరిశుభ్రతతో కాలనీ ప్రజల ఇక్కట్లు
- పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్న స్థానిక ప్రజలు



వేములవాడ, ఫిబ్రవరి 11, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని 12వ వార్డు మార్కండేయ నగర్ సాయి బాబా ఆలయ సమీపంలో ఉన్న కాలనీలో పారిశుద్ధ్యం కొరవడి అస్తవ్యస్తంగా మారిందని స్థానిక కాలనీ ప్రజలు వాపోతున్నారు. డ్రైనేజీ లేక ఎక్కడికక్కడే మురికినీరు ఇండ్ల మధ్య నిల్వవుండి, విపరీతమైన దుర్గంధంతో ముక్కున వేలేసుకునే దుస్థితి దాపురించిందని, పిచ్చి మొక్కలు విపరీతంగా పేరుకపోయి అంధ వికారంగా మారిందని అసహనం చెందుతున్నారు. దీంతో విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. సీసీ రోడ్లు లేకపోవడంతో మట్టి రోడ్డు గుంతలమయమై కాలనీలో రాకపోకలకు సైతం అంతరాయం కలుగుతుందని అంటున్నారు. డ్రైనేజి వ్యవస్థ లేకపోవడంతో మురికి నీరంతా మట్టి రోడ్డుపైకి చేరి చిత్తడిచిత్తడిగా మారుతుందన్నారు. వర్షాకాలం అయితే వరద నీటి నిల్వతో మిగతా 2లో..

రాజన్న, అంజన్న

## ఆలయాల అభివృద్ధి బాధ్యత నాదే

- పార్లమెంటు ఎన్నికల్లో మళ్ళీ ఎంపీగా ఆశీర్వదించండి
- దేవుడిని మొక్కనోళ్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓటేయండి
- రాముడిని మొక్కేటోళ్లంతా బీజేపీకి ఓటేయండి
- దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మోసాలు, అవినీతి బయటపడద్దని బీఆర్ఎస్ నేతలు ఎదురు దాడి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



వేములవాడ, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో ప్రజాహిత యాత్రలో భాగంగా సోమవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ క్రిష్ణా నదీ జలాల వాటాపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతున్నాయన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను దారి మళ్లించేందుకు క్రిష్ణా జలాల అంశాన్ని తెరపైకి తెస్తే..గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలు, అవినీతి బయటకు రాకుండా బీఆర్ఎస్ నేతలు ఎదురు దాడి చేస్తోంది. రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని అసెంబ్లీ సమస్యను వృథా చేస్తున్నాయి అని ధ్వజమెత్తారు. క్రిష్ణా జలాల్లో తెలంగాణ వాటా 512 టీఎంసీలు రావాల్సి ఉండగా, 299 టీఎంసీలకే అంగీకరించి గత 10 ఏళ్లలో 812 టీఎంసీల నీటిని ఏపీకి దోచిపెట్టి బీఆర్ఎస్ మోసం చేస్తే..పోతిరెడ్డిపాడుకు పొక్కపెట్టి 4 వందలకు పైగా టీఎంసీల నీటినీ సీమకు కట్టబెట్టి మిగతా 2లో..

## అర్జీలకు పరిష్కారం చూపాలి

ప్రజావాణిలో
కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దివ్యాంగుడి వద్దకు వెళ్లి తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ మిగతా 2లో..

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు



కరీంనగర్, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా, మండల, బ్లాక్, పట్టణ, నగర అధ్యక్షులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న రెడ్డి అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో పార్టీ అధిష్టానం ఎవరికీ టిక్కెట్ ఇచ్చిన అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, దీనికోసం గ్రామస్థాయి నుండి మహిళా మిగతా 2లో..



## మెగా డీఎస్సీలో అవకాశం కల్పించండి

**కలెక్టర్కు వినతిపత్రం అందించిన ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఒకేషనల్ టీచర్లు**

చిగురుమామిడి: ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే మెగా డీఎస్సీలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ పోస్టులను చేర్చేలా ప్రతిపాదనలను పంపాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో, తెలంగాణ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ అన్ ఎంప్లాయిడ్ అసోసియేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ( పార్ట్ టైం టీచర్ ) పోలోజు సదాచారి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ రంగంలో ఉపాధి లేక కళను నలుగురికి పంచే అవకాశం లేక ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ కళాకారుల జీవితాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసే అవకాశాన్ని వీరికి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పొద్దుల రాజేశ్వరి, మొలుగూరి సుమలత, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో వ్యక్తి దారుణ హత్య





వేములవాడ, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీకి చెందిన కురుకుంట్ల శ్రీధర్ (24) దారుణ హ త్యకు గురయ్యాడు. మృతుడి భార్య భాగ్యరేఖ తెలిపిన వివారాల ప్రకారం తన భర్త శ్రీధర్ ను కాలనికి చెందిన కురుకుంట్ల బాబు ఆదివారం రాత్రి ఇంటికి వచ్చి తీసుకెళ్ళాడని, కాగా తన భర్త శ్రీధర్ తిరిగి ఇంటికి రాలేదని తెలిపింది. ఈ క్రమంలో శ్రీధర్ ఎమ్మెల్యే గుస్ట్ హౌస్ వద్ద హత్య చేయబడ్డాడని సోమవారం ఉదయం సమాచారం అందిందని తెలిపింది. మృతుడి భార్య ఇచ్చిన ధరఖాస్తు మేరకు వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## రామగుండం కమిషనరేట్ లో 8 మంది ఏస్ఐ ల బదిలీ

రామగిరి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : రామగుండం కమిషనరేట్ లో 8 మంది ఎస్ఐలు సోమవారం బదిలీ అయ్యారు. కమిషనరేట్లో వీఆర్ రామగుండం లో ఉన్న టీ. కళాధర్ రెడ్డీ సీసీఆర్బీ మంచిర్యాల కి, ఎండీ. సిరజనేడ్ సీసీఎస్ పెద్దపల్లి కి, టీ.విక్టర్ జిల్లాలో గల సీసీఆర్బీ రామగుండం కి, వీ.మధుసూధన్ పీసీఆర్ మంచిర్యాల కి, టీ. గంగరాజ గౌడ్ సీసీఎస్ మంచిర్యాల కి, రామగిరి ఎస్సై కే. రవి ప్రసాద్ వీఆర్ రామగుండం కి, సుల్తానాబాద్ ఎస్సై బద్దం వినీత వీఆర్ రామగుండం కి, అంతర్గాం ఎస్హెచ్ఓ బి. సంతోష్ వీఆర్ రామగుండం కి బదిలీ చేస్తూ హైదరాబాద్ మల్టీ జోన్ –2 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాజన్న, అంజన్న ఆలయాల అభివృద్ధి బాధ్యత నాదే

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రెండు పార్టీలు కలిసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చి ప్రజల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. 5 వందల ఏళ్ల భారత ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన మోదీ మళ్లీ ప్రధాని కావాలని దేవుడిని మొక్కండి. అయోధ్య అక్షింతలను కూడా రేషన్ బియ్యమంటూ హేళన చేస్తూ మోదీ అంటే కళ్లమంటతో కాంగ్రెస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. దేవుడిని నమ్మని కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు ఎందుకు ఓటేయాలని, రాముడిని మొక్కేటోళ్లంతా అయోధ్య గుడి కట్టిన బీజేపీకి ఓటేయాలని, దేవుడిని మొక్కని వాళ్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓటేయాలన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.500 కోట్లు ఇస్తానని కేసీఆర్ మోసం చేసిందన్నారు. వేములవాడ పట్టణములో బ్రిడ్జి రెండుసార్లు కూలింది ఆ పనులు 5 ఏళ్లుగా సాగుతూనే ఉన్నయ్. బ్రిడ్జి నుండి రాజన్న ఆలయం బద్ది పోచమ్మ గుడి వద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ కోసం జనం ఎదురు చూస్తున్నారని అన్నారు. గుడి చెరువు పూర్తి కాలేదు పట్టణ మురికి నీరంతా గుడి చెరువులోకి వస్తున్నాయన్నారు. మురికి కాలువ నీరు గుడి చెరువులో కలుస్తుంది. వెంటనే కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. ఎములాడ రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులిస్తాం..



ప్రసాదం స్కీం కింద ప్రతిపాదనలు పంపాలని కోరినా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం. నన్ను మళ్లీ ఎంపీగా గెలిపిస్తే రాజన్న, కొండగట్టు అంజన్న ఆలయాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయబోమని బడ్జెట్ సాక్షిగా సీఎం చేతులెత్తేశారు. హామీలన్నీ అమలు కావాలంటే రూ.5 లక్షల కోట్లు కావాలే కానీ సర్కార్ దగ్గర పైసల్లేవ్ అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు బంధు రూ.15 వేలు, మహిళలకు రూ.2500లు ఆర్థిక సాయం హామీలు ఇక అమలు కానట్లేనని, దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నిండా ముంచబోతోందన్నారు. అధికారం పోయినా కేసీఆర్ మంది కొంపలు ఎట్లా ముంచాలనే దానిపైనే కుట్రలు చేస్తున్నడని, బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేయబోతున్నయని కొన్ని సర్వే సంస్థల ద్వారా ప్రచారం చేయిస్తున్నాడన్నారు. ప్రజలు ఛీత్కరించిన బీఆర్ఎస్ తో బీజేపీ ఎందుకు పొత్తు పెట్టుకుంటుందని, దేశవ్యాప్తంగా 400 వందల ఎంపీల సీట్లు బీజేపీ గెలవబోతోందని అన్నారు. బీఆర్ఎస్ తో పొత్తు మాకేం ఖర్మ అని, బీజేపీ తెలంగాణలోనే సింగిల్ గానే పోటీ చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ నాటకాలాడుతోందని, కేసీఆర్ ఆనాడు ఒక అడుగు ముందుకేసీ తెలంగాణ నీళ్లను రాయలసీమకు ఇచ్చిండట. ఎంత దుర్మార్గమంటే కేసీఆర్ ఆంధ్రోళ్ల కోసం ఒకడుగు ముందుకేసి దక్షిణ తెలంగాణ ప్రజల గొంతులను ఎండబెట్టిండని అన్నారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలను ఎడారిగా మార్చిండన్నారు. ఇయాళ సాగర్ ఆయకట్టు రైతులు రెండు పంట వేసుకుందామంటే నీళ్లు లేకుండా చేసిండన్నారు. ఆంధ్రోళ్లకు అమ్ముడుపోయి కేసీఆర్ క్రిష్ణా నీళ్లను ఏపీకి తాకట్టుపెడితే, ఈ కాంగ్రెసోళ్లు పోతిరెడ్డిపాడుకు పొక్కపెట్టి దక్షిణ తెలంగాణ ప్రజల గుండె మీద తన్నిర్రన్నారు. ఆనాడు నిండు అసెంబ్లీలో క్రిష్ణా నీటిని అక్రమంగా పోతిరెడ్డి పాడు ద్వారా వైఎస్సార్ నీళ్లు తీసుకుపోతున్నారని తెలిసి కూడా నోరు మెదపని దద్దమ్మలు తెలంగాణ కాంగ్రెస్ నేతలు అని, క్రిష్ణా నీళ్లపై మాట్లాడే కాంగ్రెస్ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి


మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని, ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నెల చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తది మహిళలందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఇక్కడ నేను ఆశించిన స్థాయిలో మహిళా కాంగ్రెస్ పని చేయడం లేదనిపిస్తుందని, కార్యవర్గ సభ్యులు ఇంకోసారి ఏదో సాకులు చెప్పి సమావేశాలకు డుమ్మా కొడితే ఊరుకునేది లేదన్నారు. జిల్లా, మండల, పట్టణ, నగర కమిటీలను త్వరతగతిన పూర్తి చేసి, పార్టీని బూతు స్థాయిలో బలోపేతం చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాల్లో మినిమం 15 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే విధంగా మహిళ కాంగ్రెస్ పనిచేయాలని, పార్టీ కోసం పనిచేసే వారికి పెద్దపీట వేస్తామన్నారు. పైరవీలు తన వద్ద నడవవని, నోట్ల రద్దు చేసి నల్లధనం బయటకు తీసుకొస్తా అని చెప్పిన నరేంద్ర మోడీ ఒక్కొక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తా అని వేసిండా అని ప్రశ్నించారు. చివరికి పసిపిల్లలు త్రాగే పాలపై కూడా జీఎస్టీ వేయడం ఎంతవరకు సబబని, బీసీలకు జరిగిన అన్యాయం విషయంలో ఎప్పుడు మాట్లాడని, లిక్కర్ రాని కల్వకుంట్ల కవిత అసెంబ్లీ ప్రాంగణంలో జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని మాట్లాడుతుందని, 10 సంవత్సరాల పాటు అధికారంలో బీఆర్ఎస్ ఉందని, కెసిఆర్ ను ఎందుకు అడగలేదని ప్రసహించారు. కవిత, కేటీఆర్ ఏనాడైనా ఉద్యమంలో కనబడ్డారా అని, లిక్కర్



దందాలో ఆధారాలతో సహా పట్టుబడ్డ కవితను కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. బిజెపి, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని, కాంగ్రెస్ ప్రభుత్వము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే, బిఆర్ఎస్ పార్టీ వారికి ఎందుకు ఇంత కడుపు మంట అని, కొంతమంది ఆటో డ్రైవర్లకు డబ్బులు ఇచ్చి పార్టీపై వ్యతిరేకంగా మాట్లాడిస్తున్నారన్నారు. బిజెపి, బిఆర్ఎస్ వారు ఇన్ని రోజులు దోచుకున్న డబ్బులను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బయటకు తీస్తారని, డబ్బులు తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్లమెంటు స్థాయిలో మహిళా కాంగ్రెస్ నాయకులు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, రాష్ట్ర కోఆర్డినేటర్ పద్మ, నాయకు రాళ్లు ముద్దం లక్ష్మి , చంద్రకళ, తాటిపర్తి విజయలక్ష్మి , సరళ, నీలం పద్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలకు పరిష్కారం చూపాలి



మొదటిపేజీ తరువాయి..

సిరిసిల్లలోని బీవై నగర్ కు చెందిన దివ్యాంగుడు కస్తూరి పోశేట్టి ప్రజావాణికి రాగా, కలెక్టర్ అతడి వద్దకు వెళ్లి దరఖాస్తు స్వీకరించారు. సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 22, జిల్లా ఎస్పీకి 4, డీఎంఅండ్ హెచ్ఓ, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 2 చొప్పున, వివిధ శాఖలకు కలిపి మొత్తం 41 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా..12 వార్డులోని కాలనీ

మొదటిపేజీ తరువాయి..

ఇంకా పూర్తిగా అధ్వానంగా మారుతుందని ఆవేదన చెందుతున్నారు. చెత్తా చెదారం పేరుకపోవడంతో పాములు, తేళ్ళు, జెర్రులు, విష కీటకాలు ఇండ్లలోకి వస్తున్నాయని, దీంతో భయాందోళనలకు గురవాల్సి వస్తుందని వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి, అపరిశుభ్రంగా ఉన్న కాలనీపై దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.











## పాఠశాలలను సందర్శించిన మానటరింగ్ బృందం

వేములవాడ, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): బోయినపల్లి మండలంలోని విలాసాగర్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కొదురుపాక, కేజిబివి, బోయినిపల్లి, వెంకట్రావుపల్లే, నరసింగపూర్ తదితర ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలను మానిటరింగ్ బృందం సందర్శించారు. ఈ బృందం ఆయా పాఠశాలలోని అంతర్గత మూల్యాంకనం సంబంధించిన రికార్డులను పరీక్ష పత్రాలను పరిశీలించారు. బృందం అనుమతితో 10వ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ 20 మార్కులు ఆన్లైన్ లో నమోదు చేయనున్నారు. ఈ బృందంలో ఫిజికల్ సైన్స్, తెలుగు ఉపాధ్యాయులు ఎం రాజిరెడ్డి, పి మోహనకృష్ణ తదితరులున్నారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాజ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో సోమవారం మెట్ పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కండేయ జయంతి ఉత్సవాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ నిత్యార్చనలు, మార్కండేయ స్వామి వ విగ్రహమునకు రుద్రాభిషేకం, పుష్పార్చన, ఆరాధనలు ఆలయ అర్చకులు బుక్కమఠం సంతోష్ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాజారాం, భీమనాధి సత్యనారాయణ ,సంకు ఆనందు ,అన్నం నాగరాజు, గుంటుక గౌతమ్, భాస్కర్, మురళి, వాసాల నరేష్ లతో పాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్,ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 11వ తేదీ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటలో షోటో కాన్ జపాన్ కరాటే-దూ ఇండియా హోంబు, ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి హర్షవర్ధన్ కట 12 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం,కుంత్ విభాగంలో బంగారు పతకం సాధించగా కరీంనగర్ జిల్లాలో జరిగిన ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో కటా 9 సంవత్సరాల విభాగంలో జి.రిషివర్ధన్ బంగారు పతకాలు సాధించారు.ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు.



# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**10వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజు ప్రత్యేక తరగతుల సమయంలో స్నాక్స్ అందించాలి**
**పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పెరిగే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలి**
**సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పనిచేసే ప్రభుత్వ సిబ్బంది హెల్త్ ప్రోఫైల్ రూపకల్పనకు చర్యలు**
**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి -12: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ధర్మారం మండలం బొమ్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన గౌరీ భూదేవి కుటుంబం సర్వే నెంబర్ 679/1 లో గల తమ భూమి లో పంటను చెడగొట్టి ఆక్రమించి ఇతర పంట వేసుకున్నారని, మాకు నష్టపరిహారం ఇప్పిస్తూ వారిపై కఠిన చర్యలుతీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి ఏసీపీకి రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం 18వ వార్డుకు చెందిన ఈ.మమత తనకు సదరం సర్టిఫికెట్ 77 శాతం వైకల్యంతో ఉందని, తనకు వస్తున్న వితంతు పెన్షన్ను మార్పు చేసి దివ్యాంగుల పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం చైతన్యపురి కాలనీకి చెందిన ఏ.శ్వేత తనకు ఔట్సోర్సింగ్ స్వీపర్ గా ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలో మెరుగైన ఫలితాల సాధన దిశగా జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, ఆ సమయంలో విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ అందిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి కనీసం అరగంట సమయం ముందు తప్పనిసరిగా ప్రతి రోజు విద్యార్థులు ఆడుకునే విధంగా చూడాలని, క్రీడా సామాగ్రి లేని పాఠశాల వివరాలు అందిస్తే వాటికి కనీస క్రీడా సామాగ్రి అందిస్తామని అన్నారు. పాఠశాలలను బుధవారం జిల్లా అధికారులు సందర్శించే సమయంలో వీటిని ప్రత్యేకంగా గమనించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి జిల్లా అధికారికి కొంత మంది 10వ తరగతి విద్యార్థులను కేటాయించడం జరుగుతుందని, వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న అంశంపై వివరాలు అడిగి తెలుసుకోవాలని, ప్రతి రోజు వేకప్ కాల్స్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, ఇంటి దగ్గర పిల్లలు చదివేందుకు కల్పించాల్సిన వాతావరణంపై సూచనలు



అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత పెరుగుతుందని అన్నారు. మధ్యాహ్న భోజనానికి తప్పనిసరిగా బియ్యం పాఠశాల వద్దకు చేరేలా చర్యలు తీసుకున్నామని, పాఠశాల వద్ద రైస్ డెలివరీ స్వీకరించేవారు రైస్ నాణ్యత, బరువు పై తప్పని సరిగా సర్టిఫికెట్ అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడి వల్ల అనేక మంది మృతి చెందుతున్నారని, జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఒత్తిడికి గురికాకుండా విధులు నిర్వహించాలని, మన ఆరోగ్యానికి సైతం ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరెట్ లో పనిచేసే జిల్లా అధికారులు, ప్రభుత్వ సిబ్బంది హెల్త్ ప్రోఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన వసతులను కల్పించడం జరుగుతుందని, త్వరలో న్యూట్రిషన్ తో సైతం మనం తీసుకుంటున్న ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.

---

### ప్రజావాణి సమస్యలకు
# అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కార మార్గం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు :37**
**కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల ప్రతినిధి సోమవారం 12( ప్రజా జ్యోతి) : ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీఒలు, నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# ఋషి సంస్కృతి పద్మశాలిల కుల దైవం శ్రీ భక్త మార్కండేయ

**ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాజ్యోతి) : ఋషి సంస్కృతి పద్మశాలిల కుల దైవం శ్రీ భక్త మార్కండేయ అని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు చాట్ల గణేష్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్షకొండ, వేములకుర్తి,ఫకిర్ కోండాపూర్,కేశాపూర్,డబ్బా గ్రామాలలోని పద్మశాలీ సంఘ భవనాలలో మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సంఘ సభ్యులు అంగరంగవైభవంగా నిర్వహించారు.భక్త మార్కండేయ మహాఋషి చిత్రపటానికి పలువురు నాయకులు,సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనతరం మండల అధ్యక్షుడు చాట్ల గణేష్ మాట్లాడుతూ ఋషి సంస్కృతి పద్మశాలీల కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయ మహా ఋషి



జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం సంఘ అభ్యున్నతికి చిహ్నం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌవర అధ్యక్షుడు నందగిరి రాజేంద్రప్రసాద్, సంఘ పెద్దలు మామిడాల వరప్రసాద్,గుడ్ల అశోక్,శ్రీ వర్ధన్, చిలివేరి శ్రీనివాస్,అనిల్,క్యాతం రాజ్ కుమార్, బుస రమేష్ , జోగ ధనంజయ, మాజీ జడ్పీటీసీ అమృత భాయ్, దాసరి గణేష్,గుడ్ల నాగరాజు, సందుపట్ల వేణు గోపాల్, గుడ్ల ప్రభాకర్, సందుపట్ల నరేష్,గుడ్ల సంతోష్,కిబ్బజి లక్ష్మీ నర్సయ్య ,గుడ్ల శ్రీకాంత్ సంఘ సభ్యు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యాభై గొర్రెలు మృతి

**గొర్రెల మందను ఢీకొన్న గ్రానైట్ లారీ**

చిగురుమామిడి: ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం రాత్రి గ్రానైట్ బండలను తరలిస్తున్న గ్రానైట్ లారీ, గొర్రెల మందను ఢీకొంది. ఈప్రమాదంలో సుమారు యాభై మూగజీవాలు అక్కడికక్కడే మృతి చెందాయి. దీంతో గొర్రెల యజమానులు ముదురు సమ్మయ్య, కనకయ్యలు కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ జీవనాధారమైన గొర్రెలు మృతి చెందడంతో ఆర్థికంగా ఎంతో నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన గొర్రెల యజమానులకు వెంటనే నష్ట పరిహారం అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని యాదవ సంఘం మండలాధ్యక్షుడు ముక్కెర సదానందం యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. కాగా ఇట్టి ప్రమాదంపై స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రానైట్ లారీని సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బండి రాజేష్ తెలిపారు.

## ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తి



మంథని, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) చెట్లను పెంచండి ప్రకృతి సంపదను పంచండి అనే నినాదంతో మంథని పట్టణానికి చెందిన వనజీవి, ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తి తనదైన శైలిలో పచ్చదనాన్ని ప్రజలకు పంచుతున్నాడు. చొప్పదండి నవోదయ పాఠశాలలో ఉద్యోగిగా పదవి విరమణ చేసిన గట్టు కృష్ణమూర్తి విశ్రాంత ఉద్యోగిగా చెట్ల పెంపకం పై మక్కువ పెంచుకున్నాడు. మంథని మునిసిపాలిటీ పరిధిలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా మొక్కలను నాటి పెంచడం ఆయన దినచర్యగా మారింది. సోమవారం మంథని బ్రిడ్జి వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మొక్కలు పెంచడం, చెట్లను పరిరక్షించడం అంటే చిన్ననాటి నుండి అత్యంత ఇష్టమని అన్నారు. తనకున్న ఈ వ్యాపకం తాను ఉద్యోగిగా ఉన్న కాలంలోనూ పదవీ విరమణ అనంతరం కూడా కొనసాగిస్తున్నానని అన్నారు.ఇందుకు మంథని అటవీ శాఖ అధికారి వి. శ్రీనివాసరావు ప్రోత్సాహకం, మంథని మునిసిపాలిటీ కమిషనర్ గుట్టల మల్లికార్జునరావు సహకారం మరువలేనిదని అన్నారు. ఈ మొక్కలు నాటి కార్యక్రమంలో తన సహకరిస్తున్న అధికారులకు, అనధికారులకు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను జీవించి ఉన్నంతకాలం మొక్కల పెంపకం, చెట్ల పెంపకం కోసం వినియోగిస్తానని అన్నారు.

## జిల్లాలో ఇద్దరు ఎస్ఐల బదిలీ

జగిత్యాల క్రైమ్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ ఏ. అనిల్ ను ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ఐ ఉమా సాగర్ ను వెల్గటూర్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్ఐలు సకాలంలో రిపోర్ట్ చేయాలని సూచించారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**ప్రజల వద్దకే కేంద్ర ప్రభుత్వ పథకాలు**
**అందించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర**
**ప్రతి పేదింటి మహిళకు ఉజ్వల్ యోజన**
**10 లక్షల వరకు ఉచితంగా చికిత్స**
**అందించేందుకు ఆయుష్మాన్ భారత్**
**పెద్దపల్లి భూంనగర్ లో వికసిత్ భారత్ యాత్ర**
**పాల్గొన్న కేంద్ర రసాయన, ఎరువుల శాఖ**
**సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ**
**ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ**





పెద్దపల్లి, ఫిబ్రవరి -12: పేదరిక నిర్మూలన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన వారందరూ వాటిని వినియోగించుకోవాలని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ అన్నారు. సోమవారం పెద్దపల్లిలోని భూంనగర్ లో నిర్వహించిన వికసిత్ భారత్ యాత్రలో కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రభుత్వ ఆర్థిక సలహాదారు మనోజ్ సేతీ మాట్లాడుతూ, దేశంలోని పేదరికం తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ నేతృత్వంలో వివిధ కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా భారత దేశం సాధిస్తున్న పురోగతి గురించి చర్చించు కుంటున్నారని, ప్రజల వద్దకు పాలన అందిస్తూ అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను చేపట్టామని తెలిపారు.తపాలా శాఖ ద్వారా సుకన్య యోజన, మహిళా సమ్మాన్ ఖాతా అనే పథకాలకు అధిక వడ్డీ అందిస్తున్నామని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ కింద 10 లక్షల వరకు ఉచితంగా చికిత్స అందిస్తున్నామని, ఉజ్వల్ యోజన కింద గ్యాస్ కనెక్షన్ లేని పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నామని, వారికి సిలిండర్ పై సైతం 300 సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. పి.ఎం.ఎస్.బి.వై పథకం కింద 2 లక్షల ప్రమాద బీమా, పి.ఎం.జె.జె.బి.వై పథకం కింద 2 లక్షల సాధారణ బీమా అందిస్తున్నా మని తెలిపారు. ఆధార్ సెంటర్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ వివరాలను అప్డేట్ చేసుకోవాలని ఆయన సూచించారు. బ్యాంక్ ద్వారా దేశ ప్రజలందరికి ఆర్థిక అక్షరాస్యత అందించేదుకు అవగాహన క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వ్యాపార నిమిత్తం సెక్యూరిటీ లేకుండా లక్ష నుంచి 10 లక్షల వరకు ముద్రా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. పిఎం స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వికసిత భారత ప్రతిజ్ఞ చేసిన అనంతరం తపాలా శాఖ, ఉజ్వల్, ఆయుష్మాన్ భారత్, బ్యాంక్, ఆర్థిక అక్షరాస్యత, మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలపై క్విజ్ నిర్వహించి సరైన సమాధానాలు చెప్పిన వారికి టీ షర్ట్, క్యాపులను బహుమతులుగా అందజేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారికి క్యాలెండర్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధు మోహన్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, వార్డ్ కౌన్సిలర్, సంబంధిత అధికారులు, మెప్మా పి.డి. అర్బన్ రజినీ, ఎం.ఎల్. హెచ్.పి. నవ్య, మెప్మ సిబ్బంది, మహిళలు, ఆశ వర్కర్లు, ఆర్.పి.లు, మెడికల్, మున్సిపల్, పోస్టాఫీస్, గ్యాస్ ఏజెన్సీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాఘమాసం శుభ ముహూర్తాల తరుణం

**మహిమాన్వితం మాఘ స్నానం**



మంథని, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) మాఘం శుభము హూర్తముల మాసం అందుకే అందరూ ఈ మాసం కోసం వేయికళ్లతో ఎదురు చూస్తుంటారు. వివాహం ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులైతే మంచి ముహూర్తంలో మూడుముడులు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు.

**మాఘమాసం విశిష్టత**

మాఘమాసం తెలుగు సంవత్సరంలో 11వ నెల చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘమాసం అయింది. ఉత్తరాయన పుణ్య కాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. హిందువులకు కార్తిక మాసంలో పెట్టే దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. "మాఘం" అంటే యజ్ఞం యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి క్రతువులు నిర్వహించేవారు. కనుక ఈ మాసం మాఘమాసం అయింది.మాఘ స్నానం పవిత్ర స్నానంగా భావిస్తారు.మాఘ స్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటుంది. మృకండు ముని మనస్విని మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువు తొలగించిందని పురాణ కథనం.

**నదీ స్నానం అర్ఘ్యం:**

మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ మాసంలో మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాప వినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు దుఃఖ దారిద్రియ నాశాయ శ్రీ విష్ణోతోషణాచ! శనయాచా ప్రాతః స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం! అని చేసిన తర్వాత సవిత్రే ప్రసవిత్రేచ! పరంధామ జలేమమ!త్వత్తే తేజసా పరిభ్రష్టం, పాపం యాతు సహస్రదా అని చెదవాలి. సూర్య భగవానుని కి అర్ఘ్యం ఇవ్వాలి. స్నాన సమయంలో "ప్రయాగ"ను స్మరిస్తే ఉత్తమ బలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను "మహా మాఘం" అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ. ఈ రోజున సముద్రస్నానం మహిమాన్వితఫలదాయకమంటారు.

### 40 కోట్ల 33 లక్షల విలువ గల

# 431 ఉపాధి హామీ పనులు మంజూరు

**ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), ఫిబ్రవరి -12: జిల్లాలో 40 కోట్ల 33 లక్షల విలువ గల 431 జాతీయ ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 40 కోట్ల 33 లక్షల అంచనా వ్యయంతో 431 సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని తెలిపారు. మంథని మండలంలో 8 కోట్ల 17 లక్షల విలువ గల 88 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కమాన్ పూర్ మండలంలో 2 కోట్ల 1 లక్ష విలువ గల 30 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రామగిరి మండలంలో 4 కోట్ల 98 లక్షల విలువ గల 51 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, మంథని ముత్తారం మండలంలో 6 కోట్ల 55 లక్షల విలువ గల 65 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అంతర్గాం మండలంలో 2 కోట్ల 63 లక్షల విలువ గల 12 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, పాలకుర్తి మండలంలో 3 కోట్ల 79 లక్షల విలువ గల 24 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ధర్మారం మండలంలో 2 కోట్ల 60 లక్షల విలువ గల 24 సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి మండలంలో 2 కోట్ల 25 లక్షల విలువ గల 31 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, జూలపల్లి మండలంలో 95 లక్షల విలువ గల 16 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, సుల్తానాబాద్ మండలంలో కోటి 85 లక్షల విలువ గల 29 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఓదెల మండలంలో కోటి 85 లక్షల విలువ గల 21 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, శ్రీరాంపూర్ మండలంలో కోటి 50 లక్షల విలువ గల 24 సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఎలిగేడు మండలంలో కోటి 20 లక్షల విలువ గల 16 సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షున్ని సత్కరించిన దుద్దిళ్ళ శ్రీనుబాబు



మంథని, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) పెద్దపల్లి జిల్లా మంథని మండలం మైదుపల్లి గ్రామానికి చెందిన కుంట పోశెట్టి పెద్దపల్లి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఆదివారం నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను దుద్దిళ్ల శ్రీనుబాబు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడ్డెర కుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుపల్లి సర్పంచ్ తమ్మిశెట్టి కవిత రమేష్, మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షులు కేతం రమేష్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన తహసిల్దార్ జాహిద్ పాషా

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి12: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గంగారం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో గల పారిశుద్ధ్య కార్యక్రమాన్ని తహసిల్దార్ జహీద్ పాషా సోమవారం రోజున పరిశీలించి పేరుకుపోయిన పారిశుద్ధ్యన్ని సిబ్బందితో తొలగింపాచేశారుఈ కార్యక్రమంలోగ్రామ సెక్రెటరీ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

**కబడ్డీ అసోసియేషన్ టౌన్ అధ్యక్షులు ప్రశాంత్ రావు**



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : క్రీడాకారులు నిరంతర సాధన తోనే మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ అసోసియేషన్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు, జగిత్యాల వర్తక సంఘం సంయుక్త కార్యదర్శి బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ కోచింగ్ క్యాంప్ ను సందర్శించిన జగిత్యాల పట్టణ అధ్యక్షులు బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రావు మాట్లాడుతూ నిరంతర సాధన వల్లనే క్రీడాకారులు మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ కోచింగ్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు, ఉపయోగపడుతుందన్నారు. జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లాకు పెరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పీఈటీ రమ్య పాల్గొన్నారు.

## డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లకు అవకాశం కల్పించాలి

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే మెగా డీఎస్సీలో ఖాళీగా ఉన్నా డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లకు కూడా అవకాశం కల్పించాలని జిల్లాకు చెందిన మ్యాదారపు మారుతిచారి, గజం రవికాంత్, కే.నరేందర్, సురేష్ లు సోమవారం జగిత్యాల జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం నుండి గానీ ప్రైవేట్ రంగాలలో ఎటువంటి ఉపాధి లేక కళలను నలుగురికి నేర్పే అవకాశం లేక తమ జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్వహించే మెగా డీఎస్సీలో డ్రాయింగ్ , క్రాఫ్ట్, మ్యూజిక్ విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తున్న సర్వ శిక్ష అభియాన్ స్కూళ్ళలో గల డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ విభాగాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో గలా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.



# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**
**ప్రజావాణిలో 37 దరఖాస్తులను స్వీకరించిన అధికారులు**

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపుతున్నమని అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా స్వీకరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ




జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజలు ఇచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్య



క్రమానికి మొత్తం 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, ఆర్డీఓలు, నర్సింహమూర్తి, రాజేశ్వర్, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవారత్న" జాతీయ అవార్డు అందుకున్న "చుక్క"

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి "సేవా రత్న" జాతీయ అవార్డు – 2024 ను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో ఫిబ్రవరి 11 ఆదివారం సాయంత్రం జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రమనియన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యం.యం. గౌతమ్ ల చేతుల మీదుగా చుక్క గంగారెడ్డికి "సేవారత్న జాతీయ అవార్డు" ను అందజేశారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ చుక్క గంగారెడ్డి ఉద్యమాల చరిత్రను, సమాజానికి ఆయన చేసిన సేవలను, జర్నలిస్ట్ గా రచించిన వార్తాంశాలను కొనియాడారు. రక్తదానం, విద్యా దానం, సేవా దానంలతో పాటు ఆర్టీఐ కార్యకర్తగా, హక్కుల కార్యకర్తగా, అవినీతి – అక్రమాల, దోపిడీల నిర్మూలన కోసం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం




చుక్క గంగారెడ్డి చేసిన పోరాటాలను, ఇతరత్రా సేవలను గుర్తించి ఈ అవార్డ్ ప్రదానం చేయడం జరిగిందన్నారు. జాతీయ అవార్డ్ సెలక్షన్ కమిటీ సభ్యులు తాల్లపల్లి సురేందర్ గౌడ్ సూచనలతో, బి.ఎస్.ఎ. రాష్ట్ర అధ్యక్షులు, అవార్డుల సెలక్షన్ కమిటీ సభ్యులైన యం.యం.గౌతమ్ ల ప్రతిపాదనల మేరకు వాస్తవాలను, ఆధారాలను పరిశీలించి చుక్క గంగారెడ్డి కి ఈ అవార్డ్ ప్రధానం చేయడం జరిగిందని నేషనల్ సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్లా రాధా కృష్ణ వివరించారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటిల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్చంద సంస్థలకు ఇలాంటి అవార్డులను అందజేస్తున్నట్లు నల్లా రాధా కృష్ణ తెలియ జేశారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదిచ్చేరి రాష్ట్రాలతో పాటు మహా రాష్ట్ర, అస్సాం, ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్య ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి సుమారుగా 600 మందికి పైగా డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరైనారని ఆయన తెలియజేశారు. ప్రముఖ సినీ, గేయ రచయిత, ప్రజా కవి, గాయకుడు మిట్టపల్లి సురేందర్, బహుజన సాహిత్య అకాడమీ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరి జి.విష్ణువర్ధన్, కమిటి సభ్యులు యం.యం. గౌతమ్, బాదె వెంకటేశం, తాటికంటి అయిలయ్య, వంగ కుమారస్వామి, వై.రవీంద్రప్రసాద్, ముక్కెర సంపత్ కుమార్ తదతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు రాధాకృష్ణ ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ఎస్సీ యువతకు స్కిల్ డెవలప్మెంట్ లో ఉచిత నైపుణ్యా శిక్షణ తరగతులు

**ఎస్సీ కార్పొరేషన్ జిల్లా కార్య నిర్వహక సంచాలకులు పి.రవికుమార్ రావు**

**18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఫిబ్రవరి 16 లోగా దరఖాస్తు చేసుకోవాలి**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి–12: స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఎస్సీ యువతీ, యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులు కల్పించి,శిక్షణ అనంతరం ఉపాధి కల్పించే విధంగా శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఎస్సి కార్పొరేషన్ జిల్లా కార్య నిర్వాహక సంచాలకులు పి.రవికుమార్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి,18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన ఎస్సీ, యువతీ యువతులకు గోదావరిఖనిలో సి.ఆర్.ఎం. నాన్ వాయిస్, సి.ఆర్.ఎం. వాయిస్ కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయటం జరుగుతుందని, శిక్షణ అనంతరం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువతీ, యువకులు ఫిబ్రవరి 16 లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ సమయంలో పూర్తి వసతి, భోజన సదుపాయం ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం రెగ్యులర్ గా చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు కారని తెలిపారు. అభ్యర్థుల దరఖాస్తుతో పాటు ఇంటర్ పాస్ మెమో, ఒరిజినల్ టి.సి.,కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ ఫొటోలు 5 తీసుకొని 16 ఫిబ్రవరి లోపు ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు, లేదా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 232 లో గల ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందు సమర్పించాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ :9059386238, 9493003270 లలో సంప్రదించాలని పి.రవికుమార్ రావు ఆ ప్రకటనలో కోరారు.

## ఉద్యోగులకు స్థాన చలనం తప్పనిసరి సేవలకు కాదు

**జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నేపథ్యంలో బదిలీల్లో భాగంగా జిల్లాలో సేవలందించి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న జిల్లాలోని ఎంపిడివోలను జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఉద్యోగులకు స్థాన చలనమే తప్ప సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని అంకిత భావంతో పని చేసే ప్రతి ఉద్యోగికి ప్రజల్లో మంచి గుర్తింపు గౌరవం చిరకాలం ఉంటాయని అన్నారు. తాను జెడ్పీ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు చాలా మంది ఎంపిడివోలు విధులు నిర్వహిస్తున్నారని తామంత ఒకే కుటుంబంలాగా ఉంటు ఒకరికి మరొకరు అన్నట్లుగా సేవలు కొనసాగించమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఎన్నికవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంతటి గుర్తింపు రావడంలో ఎంపిడివోల పాత్ర ఎంతో ఉందన్నారు. పల్లె ప్రగతి జగిత్యాల జిల్లాలో పల్లెలు స్వచ్ఛంగా ఉన్నాయంటే అందులో మీ పాత్ర సేవలు మరువలేనివని ఒత్తిడిని తట్టుకొని ప్రజల కోసం మీరు అందించిన సేవలు జిల్లాకు గర్వకారణం అని అన్నారు. జగిత్యాల జిల్లాను అగ్రగామిలో నిలిపిన మీరు ఏ ప్రాంతంలో ఉన్న ఏ అవసరం ఉన్న మీ కోసం పని చేసేందుకు తాను ఎల్లవేళల సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎంపిడిఓలుగా విశిష్ట సేవలు అందించిన మీరు అందరు ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని మీ సేవలు చిరస్మరణీయంగా గుర్తుంటాయని జెడ్పీ చైర్ పర్సన్ వసంత కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రఘువరన్ మండల పరిషత్ అభివృద్ధి ఆధికారులు పాల్గొన్నారు.



# సమస్యలతో సతమతం అవుతున్న గ్రామం

**నిద్రలోకి జారుకున్న నిఘా నేత్రాలు**
**ప్రాథమిక ఆసుపత్రికి దారి లేక రోగులు అవస్థలు**
**డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక అనారోగ్యానికి గురి**



గంభీరావుపేట ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి):పాలకవర్గాల పదవులు ముగియడంతో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ప్రస్తుతం జిల్లాలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కొనసాగుతున్నప్పటికీ పారిశుద్ధం పై ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడంతో మురికి నీరు చెత్తాచెదారం వలన దుర్వాసన వెదజల్లుతుంది. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామం సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దారి లేక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.అధికారుల నిర్లక్ష్యం స్థానిక నాయకుల వైఫల్యం వలన నిత్యం ఆసుపత్రికి వచ్చే రోగులకు అవస్థలు తప్పడం లేదు. పొలాలకు నీరు వెళ్లేందుకు కాలువను తీశారు. పైప్ లైన్ వేయడం మరిచారు. నెలలు గడుస్తున్న సమస్యను పరిష్కరించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో కూడా అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారి లేకపోవడంతో ఆసుపత్రికి వెళ్లే రోగులు నానా అవస్థలు పడుతున్నారు. వృద్ధులు ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా గ్రామంలోని ముఖ్య కూడలితో పాటు గ్రామంలో ఏర్పాటు చేసిన అన్ని నిఘా నేత్రాలు పనిచేయడం లేదు. తరచు గ్రామంలో అనేక సంఘటనలు జరుగుతున్నందున పలు సంఘటనల నియంత్రణ కొరకు సీసీ కెమెరాలను బాగు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.అలాగే గత ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ఇండ్ల పక్కనే ఉన్న మురికి నీరు గుంతలు నిండి దోమల వలన కాలనీవాసులు అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకుని డ్రైనేజీ లను బాగు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ సమస్యలు ఉదాహరణలు మాత్రమే గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయని ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

మండల బిజెపి ఓబీసీ ప్రధాన కార్యదర్శి బోదాసు స్వామి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లడానికి దారి లేక రోగులు అవస్థలు పడుతున్నారు. డబుల్ బెడ్ రూమ్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక జనాలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో నేర నియంత్రణకు ఉన్నటువంటి నిఘా నేత్రాలు సక్రమంగా పనిచేయడం లేదు. అంగన్వాడి కేంద్రం మధ్యలో ఆగిపోయిన నిర్మాణన పనులు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు మరెన్నో ఉన్నవి. ఉన్నత అధికారులు ఈ సమస్యలన్నిటిపై స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

–స్పెషల్ ఆఫీసర్, తబరిజ్ లింగన్నపేట.

ఈ ప్రభుత్వం మమ్మల్ని నూతనంగా గ్రామపంచాయితీ స్పెషల్ ఆఫీసర్ గా నీయమించినది. ఈ సమస్యలు మ దృష్టికి వచ్చినందున పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాం..

# 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



జమ్మికుంట,ఫిబ్రవరి12( ప్రజా జ్యోతి): తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కోత్తూరు మల్లయ్య అధ్యక్షతన ఇల్లందకుంట మండల పరిషత్ కార్యాలయం ఎంపీ ఓ వెంకటేశ్వర్లు కి సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు..ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ హాజర్రై సమ్మె నోటీసు ఇచ్చి వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 48 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని కనీస వేతన చట్టాలు గాని పీఎఫ్ ఈయస్ ఐ సౌకర్యం కానీ పని గంటలు గాని లేకుండా కార్మికులకు సంగం పెట్టుకునే హక్కు మాట్లాడే హక్కులను నిర్వీర్యం చేస్తూ తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గంతో పాటు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల కూడా పాల్గొంటారని కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పంచాయతీ ఉద్యోగులకు 51 జీవో సవరణ చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరీలను కొనసాగించాలని కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించి పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికునికి పదిలక్షల రూపాయలు ప్రభుత్వమే ఇవ్వాలని మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు 20,000 రూపాయలు చెల్లించాలని వారాంతపు పండుగ సెలవులు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరిన 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మిక వర్గం అందరూ పాల్గొనాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి ఎండిగా రవీందర్రావు, మండల కార్యదర్శి గురుకుల బాబు, రామంచ రాజేందర్, వెంగల అంజయ్య గంధసిరి సంపత్, రవి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద విధానాలను ప్రతిఘటిద్దాం

**16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి**
**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్**

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాద విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిగతించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె – గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని గోడ పత్రికలు విడుదల చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామన్నారు. కార్పొరేట్ విధానాలను ధిక్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో 2024 ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె గ్రామీణ బంధు అన్ని కార్మికుల రంగాలను కలుపుకొని జయప్రదం చేయాలని కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలన్నీ ఏకం కావాలన్నారు. మోడీ స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానని మాటలను మర్చిపోయారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు వర్తింపజేయాలని, ప్రతి వ్యక్తికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజువారి వేతనం 600 తగ్గకుండా నిర్ణయించి ఇవ్వాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సిపిఎఫ్ రద్దుచేసి పాత పెన్షన్ ఓపీఎస్ పునరుద్ధరణ వ్యతిరేకిస్తున్నది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ పే కమిషనర్ నియమించకుండా జాప్యం చేస్తున్నదని ఆరోపిస్తూ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేసి తిరిగి యధావిధిగా పాత కార్మిక చట్టాలను అమలుచేయలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినటువంటి స్కీమ్స్ అన్నిటిని వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికులందరూ ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన, నాయకులు చంద్రయ్య, బి.శేఖర్, సలీం, హరీష్, మహ్మద్, లక్ష్మణ్, కే.వికాస్ తదితరులు పాల్గొన్నారు.






## టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందనలు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి–12: రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ పోటీలలో ప్రతిభ కనబర్చి తృతీయ బహుమతి సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. ఫిబ్రవరి 10న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా నందు విద్యాశాఖ, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టేట్ లెవెల్ సోషల్ స్టడీస్ టాలెంట్ టెస్ట్ పోటీలలో తృతీయ బహుమతి సాధించిన పెద్దపల్లి జిల్లా అంతర్గాం కేజీబీవీ పాఠశాలకు చెందిన ఏ.వైష్ణవి, జూలపల్లి జెడ్పీ హెచ్.ఎస్. బాలికల పాఠశాల విద్యార్థిని ఉప్పుల చారు భాషిని లను సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అభినందించి, వారికి మెడల్స్ ప్రశంస పత్రాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో సైతం జాతీయ, రాష్ట్రస్థాయిలో రాణించి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి.వో.కవిత, సోషల్ ఫోరం ప్రెసిడెంట్ మార రమేష్, సభ్యులు జె.సత్య నారాయణ, ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్ రెడ్డి, సరోజ శర్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అధ్యక్షుడిగా చెప్పుకునే అర్హత తిరుపతికి లేదు

**తిరుపతిని హెచ్చరించిన గౌడన్నలు**

చిగురుమామిడి: ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) గౌడ సంఘం అధ్యక్షుడిగా చెప్పుకునే అర్హత తాళ్లపల్లి తిరుపతి గౌడ్ కు లేదని గౌడ సంఘం మండల అధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈసందర్భంగా గౌడ సంఘం మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ.. ఇటీవల మండలంలో పద్నాలుగు సొసైటీలతో కలిపి నూతన మండల అధ్యక్షున్ని ఓటు ద్వారా ఎన్నుకున్నప్పటికీ, తాను ఇప్పటికీ మండల అధ్యక్షులుగా చలామణి అవుతూ, గౌడ సంఘ పాలకవర్గాన్ని దిక్కరించడం సిగ్గుచేటన్నారు. తిరుపతి గౌడ్ మండల అధ్యక్షునిగా ఉన్న సమయంలో గౌడన్నలకు ఎలాంటి మేలు చేయలేదని ఈ సందర్భంగా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తిరుపతి పద్ధతి మార్చుకొని సంఘానికి అనుకూలంగా ఉండాలని వారు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఆకుల మొగిలి గౌడ్, బుర్ర తిరుపతి గౌడ్, పైడిపల్లి చంద్రయ్య గౌడ్, బొమ్మగాని పరశురాములు గౌడ్, కనకయ్య గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కొడిమ్యాల నూతన ఎస్సై గా**

## సందీప్ బాధ్యతలు స్వీకరణ

కొడిమ్యాల,ఫిబ్రవరి 12,(ప్రజాజ్యోతి):కొడిమ్యాల మండల నూతన ఎస్సై గా సందీప్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.బుగ్గారం మండలం నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ వెంకట్రావు ను జగిత్యాల డిసిఆర్బి కి అటాచ్ చేశారు.




## చిరంజీవికి పద్మవిభూషణ్ రావడం పట్ల హర్షం

**చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్ రావు**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),ఫిబ్రవరి12: మెగాస్టార్ చిరంజీవికి దేశ ద్వితీయ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ రావడంపట్ల చిరంజీవి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవిని కలిసి అభినందనలు తెలియజేయడం కొరకు అభిమానులు బారులు తీరుతున్నారు. ఈ మేరకు సోమవారంనాడు పెద్దపల్లి జిల్లాకు చెందిన చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు సైతం చిరంజీవిని హైద్రాబాదు జూబ్లిహిల్స్లోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యాసాగర్ రావు మాట్లాడుతూ, సినీ హీరోగా ఇప్పటికే అనేక అవార్డులను అందుకున్న చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డు రావడం అభిమానులకు నిజంగా గొప్ప విషయమని సంతోషం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవంనాడు మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురష్కారం ప్రకటించిన భారత ప్రధాని నరేంద్రమోదీకి దన్యవాదములు తెలిపారు. చిరంజీవిని కలిసిన వారిలో యువత నాయకులు సముద్రాల రాజ్ కుమార్ గౌడ్, కడమంచి శివ, తాళ్ల కళ్యాణ్, తదితరులు ఉన్నారు.



# ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**జీ.ఎం కె.వెంకటేశ్వర్లు**

రామగిరి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోనీ ఆర్థిక పురోగతి సాధించాలని ఏపీఏ జీ.ఎం కె.వెంకటేశ్వర్లు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ లు అన్నారు. సింగరేణి సి. ఎస్. ఆర్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ ఎం.వి.టి.సి కేంద్రంలో నిర్వహిస్తున్న మగ్గం డిజైనింగ్ & టెక్స్ టైల్ ఫ్యాబ్రిక్ డైయింగ్ ఉచిత ఉపాధి శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏ.పి.ఏ జీ.ఎం కె.వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ ఆర్జీ–3 జీ.ఎం ఏన్. రాధాకృష్ణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 7.32 లక్షల రూపాయల నిధులతో ప్రభావిత గ్రామాల



యువతి, యువకులకు మగ్గం, టెక్స్ టైల్ డైయింగ్, కూరగాయ పండ్లకు సంబంధించిన ఆర్గానిక్ కల్టివేషన్, చిల్లి , టర్మరిక్ గ్రైండింగ్ మిషన్స్ విభాగాల్లో ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మగ్గం వర్క్ డిజైనింగ్ కి చాలా ప్రాముఖ్యత ఉందని కావున ఈ తరగతులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణకు హాజరయ్యే మహిళలకు మగ్గం వర్క్ డిజైనింగ్, టెక్స్ టైల్ డైయింగ్ కు సంబంధించిన వివిధ రకాల పరికరాలను అందజేశారు. సింగరేణి సంస్థ వివిధ నిధులతో పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఎన్నో రకాల పర్యావరణహిత, సామాజిక మరియు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం డి.బైద్య, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్. సి. రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ఎం రవీందర్ రెడ్డి, ఎంవిటీసీ మేనేజర్ మల్లన్న, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : వరంగల్ జిల్లా నర్సంపేట పద్మశాలి భవన్ లో జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లోమంథని విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాగించారు. మంథని షోటో ఖాన్ కరాటే ఇన్స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో నలుగురు విద్యార్థులు పాల్గొని కటా, కుమీతే విభాగాల్లో 4 గోల్డ్, 1 ఒక సిల్వర్ మెడల్ సాధించారు. కరాటే పోటిలలో గెలుపొందిన విద్యార్థులను జే.కె. ఏ . షోటో ఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇన్ స్ట్రక్టర్ నూకల భానయ్య, సీనియర్ మాస్టర్స్ పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ లు అభినందించారు.

## వెంకటేశ్వర స్వామి అలయ అభివృద్ధి కి నిధుల మంజూరు



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాజ్యోతి) : మహాత్మ గాంధి జాతీయ గ్రామిణ ఉపాధి హమి పథకం ద్వారా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వర్షకొండ గ్రామానికి కోరుట్ల కాంగ్రెస్ పార్టి ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,నాయకులు జువ్వాడి కృష్ణారావు సహకారం తో మంజురైన వెంకటేశ్ర స్వామి అలయ అభివృద్ధి కి 3లక్షలు,హనుమాన్ కాలనీ కి 3లక్షలు,మీది వాడకట్టు రోడ్డుకు 5లక్షల తో సిసి రోడ్ల నిర్మాణం కోరకు నిధులు మంజూరు చేయగా సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, తాసిల్దార్ ప్రసాద్ తో కలిసి భుమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు పోనుకంటి వెంకట్ , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగామ గంగాధర్, ఎక్స్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్య క్షుడు బోరిగం రాజు, టి, మనోజ్ కుమార్ ,ఇట్టేడి శ్రీను, బూస రాజేష్, బండి రాజేష్, శంకర్ రెడ్డి,ఇలాల వెంకట్ రెడ్డి, మలోవత్ సుదర్శన్ ఎంపిటిసి, తిమ్మని రాములు, జంగా విజయ్, బొల్లావోయిన శంకర్, సల్వలా రమేష్,బంటు భూమన్న, ఆరెపల్లి గంగాధర్,దోస సామెల్, ఆరేపల్లి రాజేందర్, ఆవుల నర్సయ్య, గుజ్జరి నరేష్, మంగలి భూమన్న గ్రామ కమిటీ సభ్యుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఇప్పించాలని తహసిల్దార్ కు వినతి



కాల్వ శ్రీరాంపూర్,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి12 : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామానికి చెందిన నిరుపేదలు తమకు భూమి ఇప్పించాలని తహసిల్దార్ జాహిద్ పాషకు సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు గ్రామంలోని ఎనిమిది వందల ఐదు బై మూడుసర్వే నంబర్లు గలనాలుగు ఎకరాల 20 గుంటల భూమిని అక్రమంగాపట్టా చేసుకున్నారని వారి పట్టణం రద్దుచేసి భూమిలేని మాకు ఇవ్వాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో చిలుముల రామస్వామి మొగిలి భూమయ్య నూనె రాజమ్మ చిలుముల సదయ్య చిలుముల పైడయ్యా, తూముల మురళితూన్ల లక్ష్మయ్య ఎండి అబ్దుల్లా నాగేల్లి రాజయ్య గంగారపు సంతోష్ తిరుమల పుష్పలత తో పాటు 30 మంది నిరుపేదలు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సేవలు అభినందనీయం

**మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు**




జమ్మికుంట, ఫిబ్రవరి12( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిస్వార్ధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అనునిత్యం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టి చేరవేసే క్రమంలో జర్నలిస్టుల సేవలు అభినందనీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా అనేక జర్నలిస్టుల కథనాల వల్ల ఉద్యమానికి ఎంతో మేలు జరిగిందని ఆయన కొనియాడారు. ప్రభుత్వం జర్నలిస్టులకు అన్ని విధాలుగా ఆదుకోవాలి<మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న- కోటీ మాట్లాడుతూ ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిస్వార్ధంగా సేవలందిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి నివేశన స్థలాలు అందించాలని, వర్కింగ్ జర్నలిస్టులందరికీ తక్షణమే హెల్త్ కార్డులు జారీ చేయాలని దేశిని స్వప్న- కోటి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడతాడి బాబురావు, జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెళ్ల భానుచందర్, హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహన్, కార్యదర్శి అయిత రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడు ఏబూషి సంపత్, కోశాధికారి దయ్యాల సుధాకర్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, లతో పాటు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ పొన్నగంటి సంపత్, వీణవంక జడ్పిటిసి ముసపట్ల రేణుక తిరుపతిరెడ్డి, బిజెపి నాయకులు ఆకుల రాజేందర్, స్థానిక కౌన్సిలర్ సాయిని రవి, దయ్యాల శ్రీనివాస్, భోగం సుగుణ, అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా మార్కండేయ జయంతి

రుద్రంగి,ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): రుద్రంగి మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బంధువులు మార్కండేయ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు పసుపు కుంకుమ కార్యక్రమం ఏర్పాటుచేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జయంతి రోజున పద్మశాలి కుల బంధువులకు అన్నదాన కార్యక్రమం మరియు వచ్చే మహిళా భక్తులకు పసుపు కుంకుమ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పులి రాజేష్, ఉపాధ్యక్షుడు కొండ సత్తయ్య ,కార్యదర్శి ఎలిగేటి ప్రదీప్ ,కోశాధికారి బాసని ఓం ప్రకాష్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు మంచే రమేష్ ,కార్యదర్శి పుల్లమరపు ప్రవీణ్ , కోశాధికారి బింగి గణేష్ మరియు పద్మశాలి సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# చిరుధాన్యాల ఉత్పత్తులతో ఆర్థిక చేయూత




జమ్మికుంట, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో నాబార్డ్ వారి చిరు ధాన్యాల విలువ – ఆధారిత ఉత్పత్తుల మైక్రో ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పి విజయ్ గోపాల్ రెడ్డి జి ఎన్ ఎన్ ఎస్ కె వి కె జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న మహిళలు మార్కెటింగ్ ఏ విధంగా చేయాలి ఔత్సాహికుల గా ఏ విధంగా ఎదగాలి అనే అంశాలపై వివరించారు..అనంతరం జయప్రకాష్ డిడియం నాబార్డ్ కరీంనగర్ వారు మాట్లాడుతూ నాబార్డ్ పరంగా ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తయారు చేసిన విలువ ఆధారిత ఉత్పత్తులు అమ్మకం కోసం సహకారం ఉంటుందని అన్నారు.. డాక్టర్ వెంకటేశ్వరరావు సీనియర్ శాస్త్రవేత్త కేవీకే హెడ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న ప్రతి మహిళ ఆర్థికంగా నిలబడి తన కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కోర్స్ ఇంచార్జ్ శ్రీమతి ప్రశాంతి శిక్షణ పొందిన 33 మంది మహిళలు పాల్గొన్నారు..

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన నాయకులు



జమ్మికుంట, ఫిబ్రవరి12( ప్రజా జ్యోతి): వీణవంక మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో నిర్వహించే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల 21 నుండి 24 వరకు మొక్కులు చెల్లించుటకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా తాగునీరు, ప్రాథమిక వైద్య సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా సమ్మక్క సారలమ్మ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.. వారి వెంట వీణవంక మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రఘుపాలు రెడ్డి, పోతిరెడ్డి పల్లె మాజీ సర్పంచ్ పంజాల అనూష సతీష్, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి,సతీష్, విద్యాసాగర్, మద్దుల ప్రశాంత్, మేకల సమిరెడ్డి, శ్రావణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఎంపిడివో కు సన్మానం

రుద్రంగి ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): రుద్రంగి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎంపీడీవో శంకర్ నాయక్ బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్తున్న సందర్భంగా సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల కార్యదర్శుల,మండల పరిషత్ సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు..ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు తోటి సిబ్బందికి, గ్రామాల, మండల అభివృద్ధికి అందించిన సహాయ సహకారాలు,ఆయన సేవలను కొనియాడారు.





## వైభవంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

జమ్మికుంట,ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సోమవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం కడు రమణీయంగా జరిగింది.వేద పండితులు డింగిరి ప్రవీణాచార్యులు, ఎలుబాక ఫణి శర్మ, దేశ్ముఖ్ విజయ్ శర్మ, నరేందర్ శర్మ, భార్గవ్ శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రంగా వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ పునర్ నిర్మాణం చేసుకొని సంవత్సరం కాలం పూర్తి చేసుకొని ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భోగం సుగుణ,దయ్యాల శ్రీనివాస్, భోగం వెంకటేష్,ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, ముదాం తిరుపతి, పంజాల అనిల్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రామన్న, కట్టుకోజుల మహేందర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ విద్యార్థులు అధైర్య పడకుండా ప్రోత్సహించాలి

**ప్రతీ మంగళవారం ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లను విజిట్ చేయాలి: కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



జగిత్యాల ప్రతినిధి సోమవారం 12 (ప్రజా జ్యోతి) : వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అధైర్య పడకుండా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసామని, కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని, మిగతా అధికారుల నుండి ఎటువంటి రిపోర్ట్ తమకు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళను తప్పకుండా సందర్శించాలని, విద్యార్థులకు మనమే ఒక సపోర్ట్ సిస్టమ్ లా ఉండాలని పిల్లలు ఎలా చదువుతున్నారు, హాస్టళ్ళలో ఎం జరుగుతున్నది అన్ని విషయాలను తెలుసుకొని తమకు రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని పరీక్షలలో ఫెయిల్ అయితే మళ్ళీ ప్రయత్నించాలని పరీక్షలే జీవితం కాదని కలెక్టర్ తెలిపారు. అలాగే వారికి వ్యక్తిగత పరిశుభ్రత మోటివేషన్ తరగతులు, విద్య పట్ల అవగాహన తరగతులు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరుగుతున్న ప్రదేశాలు తనిఖీ చేయాలని పేర్కొన్నారు. చిన్న చిన్న విషయాలకు పిల్లలు చాలా సెన్సిటివ్ అయి వారి ప్రాణాలను తీసుకుంటున్నారని, అలా జరుగకుండా హాస్టల్స్ లో పిల్లలకు ఏదైనా సమస్య ఉంటె వార్డెన్లతో షేర్ చేసుకోవాలని, వారికి ఫ్రీ కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మానాన్నల కష్టం దూరం చేసిన కొడుకు

**పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ తయారు**
**సిరిసిల్ల ప్రభుత్వ స్కూల్ విద్యార్థికి కలెక్టర్ అభినందన**
**ఎగ్జిబిట్ ను టీవర్క్స్ కు పంపాలని ఆదేశం**





రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 12, (ప్రజాజ్యోతి): పవర్ లూమ్ లపై ఉత్పత్తి అయ్యే క్లాత్ ఫోల్డింగ్ లో తల్లిదండ్రులు జ్ఞానేశ్వర్-రూప ఇబ్బందులు చూడలేక సిరిసిల్ల శివ నగర్ లోని కుసుమ రామయ్య బాలుర స్కూల్ పదో తరగతి విద్యార్థి జక్కని హేమంత్ పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ తయారు చేశాడు. సిరిసిల్ల పట్టణం గణేష్ నగర్ కు చెందిన జక్కని జ్ఞానేశ్వర్-రూప కొడుకు హేమంత్ పదో తరగతి చదువుతున్నాడు. నిత్యం తన ఇంట్లో పవర్ లూమ్ లపై ఉత్పత్తి అయిన బట్టలను మడత పెట్టేందుకు తన తల్లిదండ్రులు, సమీపంలోని కార్మికులు ఇబ్బంది పడుతున్నది చూసాడు. గంటల తరబడి బట్టను మడత పెడుతూ కాళ్లు, నడుము నొప్పులతో బాధపడే వారిని చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. వారి కష్టాలను ఎలాగైనా దూరం చేయాలని ఎన్నో రోజులు ఆలోచించాడు. దీనిపై తన స్కూల్ లోని ఉపాధ్యాయులతో మాట్లాడాడు. వారి సలహాలు, సూచనల మేరకు దాదాపు రెండు నెలల పాటు కష్టపడి రూ. రెండు వేలతో పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ ను చక్రాలు, చైన్స్, మోటార్, సెన్సార్ ను ఉపయోగించి తయారు చేశాడు. బట్టలు మడత పెట్టేందుకు గంట సమయం పడుతుండగా, ఈ యంత్రం సాయంతో కేవలం 10 నిమిషాల వ్యవధిలో పూర్తి చేయవచ్చని హేమంత్ చెప్పాడు. హేమంత్ కు కలెక్టర్ అభినందన 10వ తరగతి విద్యార్థి జక్కని హేమంత్ నేత కార్మికులకు ఉపయోగపడే పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ను తయారు చేసినందుకు కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. విద్యార్థి ఎగ్జిబిట్ విషయాన్ని కలెక్టర్ దృష్టికి డీపీఆర్ఓ దశరథం ఆదివారం తీసుకెళ్లారు. దీంతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో హేమంత్ ఎగ్జిబిట్ ను ఏర్పాటు చేయగా, కలెక్టర్ పరిశీలించారు. దాని వినియోగం గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఎగ్జిబిట్ ని టీ వర్క్స్ హైదరాబాద్ కి పంపించి పేటెంట్ కోసం ప్రయత్నం చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. తయారు చేసేందుకు కారణాలు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుల సహాయ సహకారాల గురించి తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. నిరుపేద కుటుంబంలో ఉన్న హేమంత్ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని, వారి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హేమంత్ నాన్న జ్ఞానేశ్వర్ కరోనాకాలంలో చనిపోయారు. అతడికి భార్య రూప, పూనం, హేమంత్, కీర్తి ఉన్నారు. నేత కార్మికురాలిగా పనిచేస్తూ పిల్లలను చదివించడం చాలా ఇబ్బందిగా ఉందని హేమంత్ తల్లి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థుల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. హేమంత్, ఎగ్జిబిట్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ ను టీ వర్క్స్ తీసుకెళ్లడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్ ను ఆదేశించారు. తన కుమారుడు హేమంత్ తయారు చేసిన ఎగ్జిబిట్ ను చూసి స్పందించి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన కలెక్టర్ కు రూప, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, టెక్స్టైల్ ఏడీ సాగర్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ప్రధానోపాధ్యాయుడు మోతిలాల్, సైన్స్ ఉపాధ్యాయులు సరిత, శ్రీహరి, రజిత, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పెట్రోల్ బంక్ నందు హై రెజల్యూషన్ కలిగిన సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**ప్లాస్టిక్ బాటిల్స్, క్యాన్లలో పెట్రోల్ పోయుటకు అనుమతి లేదు.**
**ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ యజమానులు, నిర్వాహకులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. పలు సందర్భాల్లో ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ కొనుక్కొని కొంతమంది నేరస్తులు పలురకాల నేరాలకు పాల్పడుతున్నారని, జిల్లాలో గల పెట్రోల్ బంక్ యజమానులు ఎవరు కూడా పెట్రోలియం యాక్ట్ 2002 ప్రకారం పెట్రోల్ ను ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పోయావద్దని సూచించారు.ఎవరైనా పై చట్టాన్ని ఉల్లంగించి, బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ పోసిన ట్లైతే అట్టి పెట్రోల్ బంక్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పెట్రోల్ బంక్ లకు నిత్యం వాహనదారులు పెట్రోల్ నిమిత్తం ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని అందువలన పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ కింద జిల్లాలో ఉన్న ప్రతి పెట్రోల్ బంక్ లలో హై రెజల్యూషన్, నైట్ విజన్ కలిగిన సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నియత్రించవచ్చని,నేరస్తులను,ఏదైనా ప్రమాదాలు, సంఘటనలు జరిగినా త్వరగా గుర్తించవచ్చన్నారు. పెట్రోల్ బంక్ లలో ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన నిబంధనలు తప్పకుండా పాటించాలి.సబ్ డివిసినల్ అధికారులు, ఇన్స్పెక్టర్ లు,ఎస్.ఐ లు ప్రతి మూడు నెలలకొకసరి తనిఖీలు నిర్వహిస్తారని పై నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలనే నిబంధనలను కఠినతరం చేయడానికి నో హెల్మెట్ నో పెట్రోల్ నినాదంతో జిల్లా పోలీస్ శాఖ ముందస్తుగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతమన్నారు. పెట్రోల్ బంక్ యజమానులు బంకులో పనిచేసే సిబ్బందితో సమావేశమై హెల్మెట్ లేకుండా పెట్రోల్ కోసం వచ్చిన వాహనదారులకు హెల్మెట్ లేనిదే పెట్రోల్ పోయారాదని ప్రతి వాహనదారుడుకి అవగాహన కల్పించాలన్నారు. రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీ లో భాగంగా జిల్లా ప్రధాన రహదారుల వెంబడి ఉన్న పెట్రోల్ బంక్ లలో పని చేసే సిబ్బంది కి మొదటి దశలో సిపిఆర్, ప్రథమ చికిత్స పై శిక్షణ ఇవ్వడం జరిగిందని,రెండవ దశలో లో మళ్ళీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, తద్వారా రహదారుల వెంబడి ప్రమాదాలు జరిగిన సమయాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, టౌన్ సి.ఐ రఘుపతి,జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

## కుటుంబం క్షేమం కోసం హెల్మెట్ ధరించండి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**



సిరిసిల్ల టౌన్:ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి) ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి గాంధీ,అంబేద్కర్,గోపాల్ నగర్, కొత్త బస్టాండ్,నేతన్న చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని,ముఖ్యంగా ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ముఖ్యంగా తమ కుటుంబ క్షేమంకన్నా మన క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని ప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. వాహనదారులు జరిమానాలు పడ్డాయని అనుకోకుండా వుండాలంటే ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది. కావున, ప్రతి ద్వీచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. ఈ ర్యాలీలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి,టౌన్ సి.ఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

## రామగిరి లో 51 సీసీ రోడ్లు నిర్మాణ పనులు మంజూరు

రామగిరి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 40 కోట్ల 33 లక్షల విలువ గల 431 జాతీయ ఉపాధి హామీ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంజూరు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు వేసేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 40 కోట్ల 33 లక్షల అంచనా వ్యయంతో 431 సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంజూరు చేయగా, రామగిరి మండలంలో 4 కోట్ల 98 లక్షల విలువ గల 51 సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు చేయబడ్డాయి. మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు సంబంధించి 51 సిసి రోడ్డు నిర్మాణా పనులకు జాతీయ ఉపాధి హామీ పథకం నుండి 4 కోట్ల 90 లక్షల నిధులను ఖర్చు చేయనున్నారు.